
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 30-09-2025
Medchal - Malkajgiri । Tuesday 30-09-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 125 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 125 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీజీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.

# లోకల్ పోరు షురూ

- మూడు విడతల్లో పంచాయితీలు
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు
- అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్
- 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 29 :**
తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల

...మిగతాది 2 లో

# లోకేష్ అన్నా.. నీకో ప్రత్యేక బహుమతి




ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత జట్టు అద్భుత విజయంలో తెలుగు ప్లేయర్ తిలక్ వర్మ కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ తర్వాత యువ క్రికెటర్ తిలక్ వర్మ ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక బహుమతి ఇచ్చి ఆశ్చర్యపరిచాడు. తాను ఆసియా కప్ ఫైనల్‌లో ధరించిన సైన్డ్ క్రికెట్ టోపీని లోకేష్‌కు బహుమతిగా ఇస్తున్నట్టు తిలక్ వర్మ వీడియో పంపారు.

# 15 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు



**జయభేరి, తిరుమల సెప్టెంబర్ 29:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.10,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో 50 వేల గదులు, 10 వేల హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి, అన్నవరం వంటి ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చడంతో పాటు, బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడమే కాక 100 ఆలయాల్లో టెంట్ సిటీలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని.. రాష్ట్రాన్ని పర్యాటక రంగానికి గమ్యస్థానంగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

...మిగతాది 2 లో

# పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు




**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 29:**
ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు.ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు,

...మిగతాది 2 లో



# స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధం

**జయభేరి, హైదరాబాద్ :**
స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎన్నికలు ఏవైనా తమ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ ఎన్నికైనా తమకు అనుకూలమే అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారని అనుకుంటోంది. వారి గ్యారంటీ కార్డులను గుర్తుచేసేందుకు, మేము బాకీ కార్డులను, తీసుకువచ్చాం. వీటిద్వారా ఆ పార్టీ బాకీలను ఇంటింటికీ చేర్చడానికి ఉద్యమించాం. బాకీ కార్డులు ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం.

...మిగతాది 2 లో




# స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

**జయభేరి, హైదరాబాద్ :**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.




# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో మన పండుగ..

ఒకటి కాదు, రెండు రికార్డులు సాధించిన బతుకమ్మ.. 63 అడుగుల ఎత్తుతో.. ప్రపంచంలోనే ఎత్తయిన బతుకమ్మగా గిన్నిస్ రికార్డు.. ఒకేసారి 1354 మందితో బతుకమ్మ ఆడటంతో.. అతిపెద్ద జానపద నృత్యంగా మరో గిన్నిస్ రికార్డు.. తెలంగాణ అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ.. మన సంస్కృతి, మన వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్న ప్రజాప్రభుత్వం!

**జయభేరి, హైదరాబాద్**

▶▶ మొదటిపేజీ తరువాయి

## లోకేష్ అన్నా.. నీకో ప్రత్యేక బహుమతి

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై భారత్ సంచలన విజయం సాధించిన తర్వాత, తిలక్ వర్మ "లోకేష్ అన్నా..! నీకో ప్రత్యేక బహుమతి! ఈ టోపీ నీకోసమే.. ఆసియా కప్ ఫైనల్‌లో నేను ధరించిన ఈ క్యాప్‌ను ప్రేమతో నీకు ఇస్తున్నా! ఈ ట్వీట్‌తో పాటు, తిలక్ సైన్ చేసిన టోపీని చూపిస్తూ ఒక వీడియో షేర్ చేశాడు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అయింది. తిలక్ బహుమతి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, నారా లోకేష్ తన X ఖాతాలో రిప్లై చేశాడు: "తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకు ఎంతో ప్రత్యేకం! ఈ టోపీ నీ చేతుల మీదుగానే స్వదేశానికి వచ్చాక తీసుకుంటాను, చాంప్!" అని స్పందించారు. ఈ ట్వీట్‌లో లోకేష్ తిలక్‌ను "తమ్ముడు" అని సంబోధించడం గమనార్హం. తిలక్ వర్మ, హైదరాబాద్‌కు చెందిన యువ క్రికెటర్, గుంటూరు స్వస్థలం. ఆసియా కప్ 2025లో తన అద్భుత బ్యాటింగ్‌తో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో అతని కీలక ఇన్నింగ్స్ భారత్ విజయంలో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఈ విజయాన్ని స్మరించుకునేందుకు తాను ధరించిన టోపీని లోకేష్‌కు బహుమతిగా ఇవ్వాలని తిలక్ నిర్ణయించాడు. నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రిగా, తెలుగు రాష్ట్రాల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి, యువ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తిలక్ వర్మ ఈ బహుమతిని లోకేష్‌కు ఇవ్వడం ద్వారా తన కృతజ్ఞతను తెలియజేశాడు. తిలక్ వర్మ ట్వీట్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక అభిమాని రాశాడు: "తిలక్ బ్రో.. నీ గిఫ్ట్ చూస్తే గుండె ఆగినంత పనైంది! లోకేష్ అన్నకు ఇలాంటి సర్‌ప్రైజ్ ఇవ్వడం అద్భుతం. మరొకరు, "తెలుగు కుర్రాడు తిలక్.. నీవు మా గర్వం!" అని కామెంట్ చేశారు. ఈ ఘటన రాజకీయ, క్రీడా రంగాల మధ్య సానుకూల బంధాన్ని సూచిస్తూ, తెలుగు రాష్ట్రాల్లో ఆనందోత్సాహాలను రేకెత్తించింది. లోకేష్ తన ట్వీట్‌లో తిలక్ స్వదేశానికి తిరిగి వచ్చినప్పుడు ఈ టోపీని అతని చేతుల మీదుగా తీసుకోవాలని పేర్కొన్నారు. తిలక్ వర్మ ఆసియా కప్ విజయం, ఈ బహుమతి తెలుగు క్రీడాకారులకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## 15 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు

విజయవాడలో నిర్వహించిన పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 103 పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నామని.. రూ.10,600 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. అలానే రానున్న రోజుల్లో 50 వేల గదులు, 10 వేల హోం స్టేలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు.ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రానున్న భవిష్యత్తు అంతా పర్యాటక రంగం మీదనే ఆధారపడి ఉండబోతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 202429 పర్యాటక విధానం తీసుకొచ్చాం.. రాయితీలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో పర్యాటక రంగంలో ఎకో సిస్టమ్‌ని తీసుకొస్తామని తెలిపారు. ఈ రంగంలోని అన్ని సర్వీసులను కృత్రిమ మేథకు అనుసంధానిస్తామని తెలిపారు. అలానే స్మార్ట్ టూరిజం యాప్‌ను కూడా తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి.. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా అరకువ్యాలీ, విశాఖ, తిరుపతి, రాయలసీమ, కోనసీమలో ఉన్న హోంస్టేలను వినియోగించుకుని.. ఆ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటక రంగం వల్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు తలసరి ఆదాయం కూడా పెరుగుతాయని చెప్పుకొచ్చారు.అమెరికాలో కేవలం పర్యాటక రంగం వల్ల 2.36 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా.. మన దేశంలో మాత్రం 231 బిలియన్ డాలర్లు మాత్రమే వస్తుంది అన్నారు. ప్రతి రోజు లక్షల మంది తిరుమలకు వస్తున్నారు. అయితే వారు కేవలం దర్శనం చేసుకుని.. ఒక్కరోజు ఉండి వెళ్లి పోతున్నారు. అలా కాకుండా వారు తిరుపతిలోనే కనీసం మూడు రోజులు ఉండేలా కార్యక్రమాలు రూపొందించబోతున్నాము. అనలానే తిరుపతి, అన్నవరం ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చబోతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో 40 బౌద్ధ స్థలాలు అభివృద్ధి చేయడమే కాక.. 100 ఆలయాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలానే కేంద్ర ప్రభుత్వం 422 కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. వీటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరాన్ని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తయారు చేస్తామని చెప్పుకొచ్చారు.

## పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు

ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు. గత 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్ల లోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో '1TamilMV' వంటి వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్‌ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై 3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమీషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు.

## ఏసీబీ వలలో ఆర్ అండ్ బీ ఏఈ


✍ జయభేరి, ఆళ్లగడ్డ:



ఆళ్లగడ్డ రహదారులు భవనాలు శాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దూదేకుల దస్తగిరి ని సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ.. ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌కు సంబంధించిన వర్క్ చేసుకునేందుకు గాను కాంట్రాక్టర్ నుండి ఏఈ దస్తగిరి 55 వేలు లంచం డిమాండ్ చేశారు అన్నారు. బాధితుడు రమేష్ మొదట 40000 నగదు ఇవ్వడం జరిగిందని, మరో మరో 15 వేల కోసం ఏ ఈ డిమాండ్ చేయగా లంచం ఇచ్చే ఇష్టం లేక తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు తాము , తమ సిబ్బంది దాడులు నిర్వహించి దస్తగిరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సోమన్న తెలిపారు

# హెచ్ -1బీ వీసా రగడలో అమెరికా బతుకమ్మ వేడుకలు

ప్రభుత్వం నుండి ప్రైవేటు రంగానికి మార్చే ఆర్థిక నియంత్రణ నమూనాకు, "నయా ఉదారవాదానికి/నియోలిబరిజానికి ఆద్యులు మార్గరేట్ థాచర్, రోనాల్డ్ రీగన్ లు. అమెరికా, బ్రిటన్ దేశాలు ప్రపంచీకరణ, సరళీకరణ పెట్టుబడిదారీ వ్యవస్థలతో తెచ్చిన మార్పులు ఆయా దేశాల్లోని మెజారిటీ ప్రజలకు ప్రయోజనం కలిగించలేదు. నాడు ప్రపంచీకరణ దేశాలు తమ ఉత్పత్తులను పెంచు కోవడానికి, మార్కెట్ గుత్తాధిపత్యంతో ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని విస్తరించుకోవడానికి నైపుణ్యం కలిగిన వలస ఉద్యోగులను రారమ్మని పిలిచిన గ్లోబలైజేషనే నేడు వీసా రుసుం పెంచుకోవడం ద్వారా మరింత ఆదాయాన్ని పెంచుకోవాలని యోచిస్తున్నారు. అలాగే దేశీయ నిరుద్యోగ అసంతృప్తిని చల్లార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగమే అమెరికా ఇండియన్స్/తెలుగు అమెరికన్స్,యితర దేశాల నుండి వచ్చే వలసలపైన హెచ్ 1బీ వీసా రుసుం పెంచడానికి, నివాస కాలపరిమిత ఆంక్షలను కఠినతరం చేయడానికి ప్రణాళిక చేస్తున్నారు.




అమెరికా అంటేనే విభిన్న దేశాల, సాంస్కృతుల జనావాసాలతో,సాంకేతికతలతో వర్ధిల్లుతున్న దేశం. జెనోవా ఇటలీ దేశానికి చెందిన అన్వేషకుడు,నావికుడు "క్రిస్టోఫర్ కొలంబస్"కాథలిక్ చక్రవర్తుల (స్పెయిన్ రాజులు)పురమాయింపుతో, ఆసియాకు పశ్చిమ మార్గాన్ని కనుగొనడానికి మూడు నౌకలలో 1492 ఆగస్ట్ 3న స్పెయిన్ నుండి అట్లాంటా సముద్రం మీదుగా బయలు దేరారు. రెండు నెలల ప్రయాణ అనంతరం అక్టోబర్ 12న అమెరికాకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఆదిమ గిరిజన తెగలు ఉన్నారు.వీరి పూర్వీకులు కొన్ని వేల సంవత్సరాల క్రితం ఆసియా నుండి అమెరికాకు వచ్చి చేరారని(బహుశా అలాస్కా ఆసియాతో కలిపి ఒకే భూభాగంగా ఉండేదని మానవ శాస్త్ర పరిశోధనలలో తేలింది.)చరిత్ర చెపుతోంది. ఉత్తర అమెరికన్లలోని ఆదిమ వాసులు చెరోకి,మాయా/యూకాటెక్, ఆజ్ టెక్, నవాజో,స్యూ తెగల పేర్లే భాషలకు వర్తించాయంటారు. ప్రస్తుత అంచనాల ప్రకారం వీరు అమెరికా, కెనడాలో కలిపి దాదాపు 30 లక్షల మంది ఉంటారనే అంచనా ఉంది.అయితే కొలంబస్ చేరుకున్న అమెరికాను భారత దేశంగా, ఇక్కడి ఆదివాసీలను భారతీయులుగా భావించి పశ్చిమ ఇండియా అని,రెడ్ ఇండియన్స్", ఎర్ర భారతీయులని చెప్పాడు. కొలంబస్ అన్వేషణ ఫలితంగా యూరోపియన్లు అమెరికాలో అడుగుపెట్టారు. బ్రిటిష్ వారు,స్పెయిన్ వారు,ఫ్రెంచ్ వారు కలిసి 15వ, శతాబ్దం నుండి 19వ, శతాబ్దం లోపల అమెరికా భూభాగామంతా వ్యాపించారు. అప్పటికే ఉన్న రెడ్ ఇండియన్స్ /ఆదిమ తెగల మీద ఆధిపత్యం సాధించారు. 1607 లో మొదటి శాశ్వత జేమ్స్ టౌన్ స్థాపించబడింది. దాదాపు 167 సంవత్సరాలు బ్రిటిష్ /యునైటెడ్ కింగ్ డమ్ వలస పాలనను సాగించింది. చివరకు వలసపాలన అవలంబించిన నియంతృత్వమే మెడకు చుట్టుకుంది. ప్రజలను నుండి అధిక పన్నుల వసూలుకు తలపడింది. బోస్టన్ లో సైనిక చర్యతో ఊచకోతకు పాల్పడింది. దానితో వలసపాలనకు వ్యతిరేకంగా లెక్సింగ్టన్, కాన్కార్డ్ యుద్ధాలు జరిగాయి. 1775 ఏప్రిల్ 19 న వలసవాద మిలీషియాలు బ్రిటిష్ దళాలతో ఘర్షణకు దిగాయి. సరటోగా యుద్ధంలో నిర్ణయాత్మక విజయం వరించింది. అమెరికా పెట్రియాట్ దళాలు కాంటినెంటల్ ఆర్మీగా వ్యవస్థీకృతమై జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో బ్రిటిష్ సైన్యాన్ని ఓడించాయి. ఈ యుద్ధాలు ఉత్తర అమెరికా, కరేబియన్, అంట్లాటిక్ మహా సముద్రంలో జరిగింది. అలాగే ఆంగ్లో ఫ్రెంచ్, ఆంగ్లో స్పానిష్ తో జరిగిన యుద్ధాలతో బ్రిటన్ కోలుకోలేని దెబ్బతింది.

దానితో థామస్ జెఫెర్సన్ రూపొందించిన అమెరికా స్వాతంత్ర్యాన్ని కాంటినెంటల్ కాంగ్రెస్ అధికారికంగా 1776 జూలై 4న అధికారికంగా ఆమోదించబడింది. అమెరికా 13 రాష్ట్రాల నుండి బ్రిటిష్ దళాలను ఉపసంహరించుకునే ఒప్పందంపై 1782 నవంబర్ 30న బ్రిటన్, ఫ్రాన్స్ లు సంతకాలు చేశాయి. అప్పుడు ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి వెర్జెన్నెస్ శాంతి చర్చలకు కృషి చేశాడు. దానితో మరల 1783 జనవరి 20 న ఫ్రాన్స్ గ్రేట్ బ్రిటన్ తో శాంతి ఒప్పందాలపై సంతకాలు చేసింది. చివరగా పారిస్ లో కింగ్ జార్జ్ 3, గ్రేట్ బ్రిటన్ యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా 1783 సెప్టెంబర్ 3న ఒప్పంద సంతకాలు చేశారు. దీనికి పారిస్ ఒప్పందంగా పేరు స్థిరమైంది. ఉత్తర అమెరికా 13 రాష్ట్రాల భౌగోళిక సార్వభౌమ సంయుక్త రాష్ట్రాల అమెరికాగా విశ్వవ్యాప్తమైంది. ఇప్పుడు 50 రాష్ట్రాల యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాగా వర్ధిల్లుతుంది.




✍ మేరుగు రాజయ్య
దుద్దెనపల్లి, సైదాపూర్
9441 440 791

ప్రపంచంలో దాదాపు ప్రతి దేశం నుండి వలసలు వచ్చి అమెరికాలో జీవిస్తున్నారు. 1840 నుండి 1889 వరకు దాదాపు 90 శాతం వలసదారులు యూరప్ నుండి వచ్చారు. వీరిలో దాదాపు 70 శాతం మంది జర్మనీ,బ్రిటన్, ఐర్లాండ్ నుండి వచ్చారు. 1890 నుండి 1919 వరకు 90 శాతం మంది యూరప్ నుండి వచ్చారు. వీరిలో ఇటలీ, ఆస్ట్రియా, హంగేరి,రష్యా, పోలాండ్ వారు ఉన్నారు.1965 నుండి లాటిన్ అమెరికా, మెక్సికో, ఆసియా చైనా, భారత్, పిలిప్పీన్స్ మొదలైన దేశాల నుండి వలస వచ్చారు. 2023 నాటి లెక్కల ప్రకారం అమెరికాలోని విదేశీ జనాభాలో అనధికార వలసదారులు 27 శాతం,14.0 మిలియన్ల మంది, చట్టబద్ధమైన వలసదారులు 37.8 మిలియన్లు 73 శాతం మంది, తాత్కాలిక చట్టబద్ధమైన నివాసితులు 2.1 మిలియన్ లు,4 శాతం మంది. అమెరికాలో జన్మించిన విదేశీయుల జనాభా 51.8 మిలియన్ల మంది ఉన్నారు.2025 జూన్ నాటికి వలసదారులు దాదాపు 51.9 మిలియన్ల మంది నివసిస్తున్నారని "ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక పేర్కొంది. "నాసా"(నేషనల్ ఏరో నాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) వర్క్ ఫోర్స్ గణాంకాల్లో ఆసియా అమెరికన్స్, పసిఫిక్ ద్వీప వాసులు 7 నుండి 8 శాతం మంది నాసాలో పని చేస్తున్నారు.అందులో భారతీయులు సగం మంది ఉంటారని అంచనా ఉంది. కల్పనా చావ్లా ఉంది."అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ పిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్"(ఎఎపిఐ)నివేదిక ప్రకారం వన్ మిలియన్ అమెరికా వైద్యులలో 5 శాతం మంది ఇండియన్ అమెరికన్స్ ఉన్నారు. వర్క్ ఫోర్స్ 2019 నివేదిక ప్రకారం "సైన్స్ టెక్నాలజీ ఇంజినీరింగ్ అండ్ మాథ్స్ (ఎస్టిఇఎం) రంగాలలో 28.9 శాతం మంది భారతీయులు ఉన్నారు. భారతీయ అమెరికన్స్ ఉన్నత స్థాయి బ్యాచిలర్ డిగ్రీ అంతకంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన వారు 78 శాతం ఉన్నారు.

ఇక తెలుగు అమెరికన్స్ 2024 లెక్కల ప్రకారం దాదాపు 1.23 మిలియన్ల మంది (12.3 లక్షలు) ఉన్నారు. సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్ వారి 2018 నాటి భాష నివేదికలో తెలుగు భాష వాడకం 2010 నుండి 2017 నాటికి 86 శాతం పెరిగిందని తెలిపింది. అమెరికాలో ఎక్కువ మంది మాట్లాడే విదేశీ భాషలలో హిందీ,గుజరాత్,తెలుగు మాట్లాడే వారు ఉన్నారని పేర్కొంది.హైదరాబాద్ లోని అమెరికా కాన్సులేట్ 2023 లెక్కల ప్రకారం భారతీయ విద్యార్థులలో తెలుగు విద్యార్థులు 56 శాతం ఉన్నారని పేర్కొంది. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను భారత్,చైనా అధిగమించారని తెలిపింది. అమెరికాలో దాదాపు 3,30,000 మంది భారతీయ విద్యార్థులు చదువుచున్నారు.ఇలా సకల దేశ ప్రజలకు నిలయమైన అమెరికా సాంకేతికత, ఆర్థిక అభివృద్ధిలో అక్కడ నివసించుచున్న అన్నీ దేశాల ప్రజల కృషి ఉంది. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు "డొనాల్డ్ జాన్ ట్రంప్"హెచ్ 1బి వీసా రుసుం పెంచడంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

2025 బతుకమ్మ పండుగ వేడుకలను ఉద్దేశించి అమెరికా రాష్ట్ర గవర్నర్ లు ఎటువంటి సందేశాలను ఇవ్వలేదు. కాని గతంలో అమెరికా నార్త్ కరోలినాలోని "'షార్లెట్ నగరంలో"'బతుకమ్మ పండుగకు అధికారకమైన గుర్తింపు నిచ్చారు. తెలుగు మాట్లాడే సమాజం వైద్యం, ఇంజినీరింగ్ రాజకీయాలు, న్యాయపరంగా నార్త్ కరోలినా పురోగతిలో భాగస్వామ్యం అవుచున్నారని శ్లాఘించారు. అలాగే తెలుగు ప్రజలందరూ వైభవోపేతంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తించిన"'షార్లెట్ నగర మేయర్ వి.అలెగ్జాండర్ వైల్స్,నార్త్ కరోలినా గవర్నర్ రాయ్ కూపర్ లు "'తెలంగాణ హెరిటేజ్ వీక్"/వారసత్వ వారంగా అధికారికంగా "'ప్రకటించారు. బతుకమ్మ పండుగను భూమి, నీరు, చెట్లు, మొక్కలు, ప్రకృతిని మానవులు పంచుకునే స్వాభావిక సంబంధానికి సంబంధించిన వేడుకగా కూడా కొనియాడారు.జార్జియా గవర్నర్ బ్రియాన్ పి.కెంప్ మానవులు పంచుకునే స్వాభావిక సంబందాన్ని కాలానుగుణ పువ్వులతో ఆనందం, ఉల్లాసంతో కూడిన మహిళల జానపద నృత్యాలు, కుటుంబాల సమేతంగా నిండుగా జరుపుకునే పండుగ అని కొనియాడారు. అమెరికాలో అత్యంత శక్తివంతమైన భారతీయ సాంస్కృతిక వేడుకలలో ఒకటిగా బతుకమ్మ పండుగకు గుర్తింపు ఉంది. ఆంగ్లంలో బతుకమ్మను "మదర్ గాడెస్ కమ్ అలైవ్"అని గౌరవిస్తారు. తెలంగాణ మహిళలు గౌరీ(పార్వతి రూపం) దేవతను గౌరవించడానికి మానవులు,ప్రకృతి మధ్య ఉన్న బంధాన్ని కొనసాగించే పండుగగా భావిస్తారు. ఈ 2025 బతుకమ్మ వేడుకలను సెప్టెంబర్ వీకెండ్ సెలవులు శని, ఆదివారాల్లో 27,28 తేదీలలో "అమెరికన్స్ తెలుగు అసోసియేషన్ (ఎటిఎ), "గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జిటిఎ), తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టిడిఎఫ్),గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ మొదలగు తెలుగు అమెరికన్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో అమెరికాలోని తెలుగు ప్రజలు నివసించే రాష్ట్రాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరపుకున్నారు.. మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ పట్టణం బ్రోమెసలిక్ పార్క్ లో ఆదివారం రోజున "తెలంగాణ ఫ్లవర్ ఫెస్ట్ వెల్ కమిటీ" ఆధ్వర్యంలో కూడా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## లోకల్ పోరు షురూ




ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 1**

అక్టోబర్ 9 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 11 నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 12 నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 15 నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలి విడత ఎన్నికలు
నవంబర్ 11 ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 2**

అక్టోబర్ 13 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 15 నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 16 నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 19 నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు
నవంబర్ 11 ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 1**

అక్టోబర్ 17 గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 19 నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 20 నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 23 నామినేషన్ల ఉపసంహరణ
అక్టోబర్ 23 సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా
అక్టోబర్ 31 ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 2**

అక్టోబర్ 21 గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 23 నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 24 నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 27 నామినేషన్ల ఉపసంహరణ
అక్టోబర్ 27 సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 4 ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ - ఫేజ్ 3**

అక్టోబర్ 25 గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 27 నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 28 నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 31 నామినేషన్ల ఉపసంహరణ
అక్టోబర్ 31 సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 8 ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# ఉపాధి డబ్బుల కోసం కూలీల నిరీక్షణ

జయభేరి, గార్ల, సెప్టెంబర్ 29:



వేసవికాలంలో పొద్దంతా ఎండలో కష్టపడి పని చేస్తే చెల్లించాల్సిన కూలి డబ్బులు ఐదు నెలలు కావస్తున్న చెల్లించకపోవడంతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని 3000 మంది కూలీలు తమకు రావలసిన 75 లక్షల రూపాయల పెండింగ్ వేతనాల కోసం నిరీక్షిస్తున్నారు. వలసలు నివారించి నివాసం ఉంటున్న ప్రాంతంలోనే కూలి పనులు చూపి కూలీలకు ఆర్థిక కష్టాలు తీర్చేందుకు రూపొందించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఉపాధి కూలీలకు ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదనే విమర్శలు వస్తున్నాయి. గార్ల మండలంలో 3000 మంది ఉపాధి కూలీలు గత వేసవిలో రెండు వారాలపాటు నిర్విరామంగా ఉపాధి పనులు నిర్వహించారు. అయితే వారికి ఐదు నెలలు కావస్తున్న కూలి పనుల డబ్బులు చెల్లించకపోవడం తో పాటు వేతనాలు పెండింగ్ లో ఎందుకు ఉన్నాయో సమాధానం చెప్పేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ లో ఉన్న కూలి డబ్బులను తమ వ్యక్తిగత ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారో తెలియక నిత్యం పాసు పుస్తకాలు చేతపట్టుకొని బ్యాంకులు, పోస్ట్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడు చుసినా ఖాతాలో డబ్బులు జమ కాలేదని సమాధానం వస్తుండడంతో కూలీలు నిరాశకు లోనవుతున్నారు. చేసిన పనులకు కూలి సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమ చేయాల్సి ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపిస్తున్నారు. కూలి డబ్బులతోనే జీవనం సాగించే వ్యవసాయ ఆధారిత కూలీలు డబ్బులు ఇవ్వకపోవడంతో జాతీయ ఉపాధి హామీ పనులకు మళ్లీ వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఎప్పటికప్పుడు కూలి డబ్బులు ఇస్తే తప్ప ఇంట్లో గడవని స్థితి ఉండగా, పనులు చేసి ఐదు నెలలు దాటుతున్న ఇవ్వకపోవడంతో, ఇతర ఉపాధి పనులకు మళ్లీ వలస బాట పట్టే పరిస్థితి గార్ల మండలంలో నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలీలకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి, పనులు చేపట్టిన వెంటనే నమోదు చేసి, చెల్లింపులు చేస్తే తప్ప ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరే పరిస్థితి లేదు.



### బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం

**సర్జన్ స్వరూప్, ఏపీఓ, గార్ల**

గార్ల మండలంలోని వివిధ గ్రామాల్లో వేసవికాలంలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకంలో 3000 మంది కూలీలు పాల్గొన్నారు. సుమారు ఒక్కొక్కరికి 2500 రూపాయల చొప్పున 75 లక్షల రూపాయల వరకు చెల్లించాల్సి ఉంది. పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు వివరాలను ప్రభుత్వానికి ప్రతిపాదించాం. నిధులు మంజూరు కాగానే కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.



## శ్రీరామ్ కాలనీలో ఘనంగా దుర్గమాత పూజలు

- ముఖ్య అతిథిగా నైన జషువాల్

జయభేరి, మేడిపల్లి, సెప్టెంబర్29 :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో దుర్గమాతకు గత 23 సంవత్సరాలుగా శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ లో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్,ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ నైనా జాషువాల్ లు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ అపార్ట్మెంట్ వాసుల భక్తి అమోఘమని కొనియాడారు.భక్తి ప్రజలలో మంచి చెడులతో పాటు సంస్కృతిని పెంపొందిస్తుందని తెలిపారు.దుర్గమాత పూజకు మమ్మల్ని పిలిచిన దుర్గమాత ఉత్సవ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు భక్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువత వ్యాపారంలో రాణించాలి

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- షాద్ నగర్ లో జెకె టైర్ స్టోర్ ను ప్రారంభించిన నవీన్ రెడ్డి
- హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 29 :

యువత ఆర్థికంగా ఎదగాలంటే వ్యాపారం ఒకటే సరైన మార్గమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని జడ్చెర్ల రోడ్డులో చంద్రకాంత్ ఏర్పాటు చేసిన జెకె టైర్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హజరై,పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పరుగెడుతున్న వ్యాపార ప్రపంచంలో వినియోగదారుల కనుగుణంగా నాణ్యమైన, మెరుగైన వసతులను ఇప్పటికప్పుడు నూతన విధానాలను అనుసరిస్తూ వారి అభిరుచులకు అనుగుణంగా వ్యాపారంలో నూతన సంస్కరణలు ప్రవేశ పెట్టి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్సు నంధీశ్వర్,కానుగు అనంతయ్య,బీఎస్ సుధీర్,ప్రేమలత యుగంధర్,అల్లోనిపల్లి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,యువనాయకులు జయంత్ రెడ్డి,రమేష్ గౌడ్,దినేసాగర్, శివ చారి, నడికుడ సంతోష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి దాని గుట్ట తండాలో జెండావిష్కరణ

- పంజాబ్ ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 29 :

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ , లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావాకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికారు. స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక గిరిజనులు ఆయనతో సంప్రదాయ నృత్యం చేశారు. అంతకన్నా ముందు చాకలి దాని గుట్ట తండాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 29:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తల్లి అంబటి శివ రత్నమ్మ మరణించడంతో ఆమె మృతదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చెన్న కిష్టయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్.ఎం.పి వైద్యుల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంతరావు, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, మండల గ్రామీణ వైద్యులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవి అవతారంలో దుర్గామాత

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్సై మహేశ్వర్ రెడ్డి

జయభేరి, మేడ్చల్ :

దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పెట్ భాషిరాబాద్ ఎస్సై మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఎస్సై దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్సై మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేవీ నవరాత్రులు ఎంతో పవిత్రమైనవి అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. 8వ రోజు దుర్గాదేవి సరస్వతీ మాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సద్దుల బతుకమ్మ మహిళలకు ప్రత్యేకమైన రోజు అవడంతో అమ్మవారిని అధికసంఖ్యలో మహిళలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి ఉషిగారి శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్, నాయకులు పిడుగుల నాగరాజు, నవీన్, శ్రీకాంత్, గుండ్లపోచంపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు ఉనిగొర్ల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ ఇదే

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసి, నోటిఫికేషన్ షెడ్యూల్ రిలీజ్ చేయగా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం సీఎం రేవంత్ వ్యూహాత్మక ప్రణాళికలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రేవంత్ సర్కార్ తాజాగా గ్రూప్1 నియామకాలు, గ్రూప్2 ఫలితాలు వెల్లడించాకే ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ రావడం వెనుక రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ ఉందనే టాక్ వినిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపి లకు చెక్ పెట్టేందుకే బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉన్నప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్‌కు మొగ్గు చూపారని టాక్ వినిపిస్తోంది.

## వైస్సార్సీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

జయభేరి, పరవాడ:



పరవాడ మండల స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసం వైసీపీ కాంగ్రెస్ పార్టీ రూపొందించి డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్య అతిధులు గా విచ్చేసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గుర్తించి వారికి మనోధైర్యం ఇవ్వటానికి ఈ డిజిటల్ బుక్ ను ప్రారంభించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ బుక్ లో వారిపై జరిగిన అన్యాయాలను నమోదు చేసుకుంటే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి తగు న్యాయం జరుగుతుందని అన్నారు. వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలకు జరిగే దాడులను అక్రమ అరెస్టులను రెడ్ బుక్ రాజ్యాంగంతో నడిపిస్తున్న విధానాన్ని ఖండిస్తూ మనం రెడ్ బుక్ కాదు డిజిటల్ బుక్ ఉండాలి మన కార్యకర్తలపై జరిగిన దాడులు మన దగ్గరే ఉండాలి వాటిని భద్రపరిచి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ అధికారులు ఎక్కడున్నా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు నాయకులకు మనోధైర్యం ఇవ్వాలని కార్యకర్తలకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని నిరూపించడానికి ఈ డిజిటల్ బుక్ ను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు అని అన్నారు.ఈ డిజిటల్ బుక్ స్కానర్ ప్రతి ఒక్కరు వారిపై జరిగిన అన్యాయాలు ఇందులో నమోదు చేసుకోవాలి మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలకు తెలియపరాచివలసిందిగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారవు, పైల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, పల్లా గోవింద్, పూర్ణ శర్మ, శేష సురేష్, సురాడ స్పీడ్ మసేను, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజం కోసం కృషి చేయాలి

జయభేరి, గార్ల, సెప్టెంబర్ 29:



టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి, ప్రభుత్వ లక్ష్యాన్ని వంద శాంతం సఫలం చేయాలని మహబూబాబాద్ జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో దాతల సహకారంతో 29 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, క్రమం తప్పకుండా మందులు వాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటే టిబి అంతం చేయవచ్చు అని సూచించారు.వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేసిన ఆహార పదార్థాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,వ్యాధి సోకిన వ్యక్తులకు దూరంగా ఉండటం, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం వలన టీబీ నివారించవచ్చు అన్నారు.దీర్ఘకాలిక దగ్గు, జ్వరం,వివరించలేని బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సంరక్షణ తీసుకోవాలని అన్నారు.పేదల ఆరోగ్యం కోసం ,సమాజ సంక్షేమం కోసం పోషకాహార కిట్లను అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శివ కుమార్, గార్ల మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఫర్టిలైజర్ అండ్ ఫెస్టి సైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగాల ఉమేష్ యాదవ్, గార్ల ఎస్ హెచ్ ఓ ఎస్.కె రిజ్వాన్ పాషా, రావూరి వెంకట్రామయ్య,ఆళ్ల సాంబశివరావు,శ్రీహరి,నవీన్, అశోక్,జయరాం,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే స్వేచ్ఛ లేదా..?!

- ప్రజా పాలనలో ప్రశ్నించే గొంతుకలను తొక్కేస్తున్నారు
- ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా..! ఇదేనా ప్రజా పాలన అంటే..?
- యువ రైతుపై థర్డ్ డిగ్రీ దాడిని ఖండించిన గిరిజన నేత ఆకాష్ నాయక్
- దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి



జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 29 :

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే స్వేచ్ఛ లేదా! పేరుకు మాత్రమే ప్రజాపాలన ఫస్ట్ నుంచి గొంతుకలను తొక్కేస్తున్న వైనం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాలో యువ రైతు దానవత్ సాయి సిద్ధుపై జరిగిన థర్డ్ డిగ్రీ దాడిని గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. యూరియా కోసం ధర్నా చేసినందుకు యువరైతుపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన పేరిట దౌర్జన్యం చేయడమేనా? సామాన్యుల సమస్యలను విని పరిష్కరించాల్సిన పోలీసులు, వారిపైనే దాడులకు దిగడం ఏమిటి? ఇదా ప్రజాస్వామ్యం? ఇదా ప్రజల రక్షణ? అని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికీ తన హక్కుల కోసం నిలబడే, ప్రశ్నించే స్వేచ్ఛ ఉందని, ఆ హక్కును అణచివేసే ప్రయత్నాలను సహించబోమని ఆయన హెచ్చరించారు.ఒక జాతిని కించపరిచేలా పోలీసులకు ఏమైనా ప్రత్యేక చట్టాలు ఉన్నాయా...? ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ నా అంటే ఇదేనా..? సామాన్యులను రక్షించాల్సిన పోలీసులు దాడులకు పాల్పడితే, ప్రజలు భయంతో బతకాలా? ఈ దారుణ సంఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి.నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.ప్రజల గొంతుకను అణచివేసే ఏ చర్యనైనా తీవ్రంగా ఎదుర్కొంటామని,న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.వాడపల్లి పోలీసులపై, ఒక యువ గిరిజన రైతును థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించినందుకు, వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

జయభేరి, గార్ల, సెప్టెంబర్ 29:

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టపురం గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తిరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చిన బతుకమ్మ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.వందలాది మంది మహిళలు ఒకచోటికి చేరి ఆడిపాడి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉమా భద్రు నాయక్,రాధ, బుజ్జి,కవిత,సరిత,సుశీల, భద్రి, అంకుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



జయభేరి, పరకాల, సెప్టెంబర్ 29:

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి మైదానంలో,దామర చెరువు వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పుట్టినిల్లు అని, రాష్ట్ర ప్రజల ఐక్యతకు, సాంప్రదాయ విలువల పరిరక్షణకు బతుకమ్మ ఉత్సవాలు గొప్ప వేదికగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. సాంప్రదాయ వాతావరణంలో బతుకమ్మ పూలతో ముస్తాబై, మహిళలు పాటలు పాడుతూ, ఆడిపాడుతూ ఆచారాన్ని కొనసాగించారు. ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని, అనంతరం దామర చెరువు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ నిమజ్జన ప్రదేశాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి



జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 29:

ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఏ ఏ దశలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన వడ్త్య రమేష్ నాయక్



జయభేరి, పి ఏ పల్లి :

పీ ఏ పల్లి మండలం అజ్మపురం గ్రామ పంచాయతీలో కొలువైన శ్రీశ్రీ దేవీ నవ రాత్రి ఉత్సవాలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు




జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో వాసవి మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసుకుని వచ్చి భక్తి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆటలాడినారు. నల్లగొండ జిల్లాలోనే దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# బతుకమ్మ ఉయ్యాలో పోయిరా బతుకమ్మ ఉయ్యాలో

- తీరొక్కపులతో బతుకమ్మల అలంకరణ..
- ఆటపాటలతో ఆడపడుచుల సంబరం..
- జానపద పాటలు డిజే స్టెప్పులతో అమ్మాయిల నృత్యాలు..







జయభేరి, మేడ్చల్ :

తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కోలాహలం సోమవారం మేడ్చల్ జిల్లాలో సందడి సందడిగా సాగింది. తీరొక్క పూలతో మహిళలంతా బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, తొమ్మిది రోజులు, నైవేద్యాలతో, తొమ్మిది రూపాలలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పులా పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళల చప్పట్లు, యువతుల కోలాటలతో ఆనందోత్సాహాల మధ్య గుండ్లపోచంపల్లి, మైసమ్మగూడలో ఘనంగా జరుపుకున్నారు. మెట్టినింటి నుంచి పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డలు తంగేడు పువ్వుల ముచ్చట్లు, గునుగు పులా మధ్య గౌరమ్మను పూజిస్తూ వేడుకలు సంబరంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అనే జానపద పాటలతో మొదలైన సద్దుల బతుకమ్మ వేడుకలు పోయిరా బతుకమ్మ మళ్ళీ వచ్చే ఏడుకు మళ్ళీరా బతుకమ్మ అనే పాటతో గౌరమ్మను గంగా వాడికి చేర్చారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనిలలో మహిళలు బతుకమ్మ చుట్టూ వలయంల తిరుగుతూ రెండు చేతుల చప్పట్లతో ఉయ్యాల పాటలను పడుతుంటే మరోపక్క యువతులు డిజె పాటలకు స్టెప్పులు వేస్తూ బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులలో ముస్తాబై సంబురపడ్డారు. బతుకమ్మ పండుగ అంటే మహిళలు ఆడిపడే ఆటలకు వారి సంతోషానికి అవదులే ఉండవు అలాంటి పండుగ తెలంగాణలో ప్రకృతితో మమేకమై ఉండటం గొప్ప విశేషం.



## పల్లా వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు

జయభేరి, దేవరకొండ :

CPI జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పల్లా వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు SBI OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT. ఈ సందర్భంగా NVT మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా తెలంగాణ నుండి నియామకం కావడం, అలాగే నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన ముద్దుబిడ్డ కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి అన్నగారికి విప్లవ అభినందనలు తెలియజేసుకోవడం గర్వంగా ఉందని తెలియజేశారు.

## త్రివేణి సంగమం వద్ద పెరుగుతున్న ప్రవాహం

జయభేరి, భూపాలపల్లి:

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువనున్న ప్రాజెక్టుల నుంచి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడంతో భారీగా వరద వచ్చి చేరుతోంది. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజికి వరద పెరిగింది. పైనుంచి 10,07,530 క్యూసెక్కుల ప్రవాహం రావడంతో 85 గేట్లు తెరిచి, అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 12.070 మీటర్ల మేర ప్రవాహం నమోదైంది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

జయభేరి, భూపాలపల్లి:

కాటారం మండల కేంద్రంలో మహాదేవపూర్‌కాటారం జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. సబ్ స్టేషన్ పల్లికి చెందిన మల్లేష్ అనే యువకుడు నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా మల్లేష్ ను భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

## కరివేపాకు కోసం వెళ్లిన మహిళకు పాముకాటు

జయభేరి, అనకాపల్లి :

అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఎస్ రాయవరం మండలం పెద ఉప్పలంలో ఓ మహిళ పాము కాటుకు గురై మరణించింది. పెరట్లో కరివేపాకు కోస్తుండగా పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పార్వతి మృతి చెందింది. ఈ ఘటనతో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా పెరుగుతున్న వరద

జయభేరి, విజయవాడ:

ప్రకాశం బ్యారేజీకి వరద పోటు భారీగా పెరుగుతుంది. ప్రకాశం బ్యారేజ్ ఇన్ఫ్లో, ఔట్ఫ్లో 6.81 లక్షల క్యూసెక్కులు. 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి వరద నీరు విడుదల చేస్తున్నారు. విజయవాడ బెర్మాపార్క్ వద్ద టూరిజం సిబ్బంది అప్రమత్తమయ్యారు. పర్యాటకశాఖ బోట్లు తాళ్లతో కట్టేసారు. నదీపరివాహక ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు. ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరికను జలవనరుల శాఖ అధికారులు జారీ చేసారు.

# ఘనంగా శరన్నవరాత్రులు ఉత్సవాలు

- బోడుప్పల్ మున్సిపల్, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శరన్నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్లో శేఖర్ రెడ్డి నిర్వహించిన చండీ హోమంలో, వివేకానందనగర్ కాలనీ, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్ధ నగర్ లో అమ్మవార్లను బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి. ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ.. ఈ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, బ్రహ్మన్న గౌడ్ పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్

జయభేరి, విజయవాడ ;

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో కీలక నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన కోర్టు తాజాగా రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల పూచికత్తుతో..రెండు ష్యూరిటీలు సమర్పించాలని.. వారానికి రెండు సార్లు విచారణకు హాజరు కావాలని షరతులు విధించింది. ఏపీ లిక్కర్ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డిని SIT జులై 19, 2025న అరెస్ట్ చేసిం. A4గా FIRలో నమోదు చేశారు. 20192024 మధ్య YSRCP హయంలోన రూ. 3,500 కోట్ల లిక్కర్ స్కామ్ జరిగిందని సటిట్ కేసు పెట్టింది. SIT చార్జిషీట్ల ప్రకారం మిథున్ రెడ్డి లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలు, లంచాల సేకరణలో ముఖ్య పాత్ర పోషించాడు. స్కామ్‌కు మస్టర్ మైండ్ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (తో కలిసి చేశారని సిట్ తెలిపింది. మిథున్ రెడ్డి డిస్టిలరీలు, లిక్కర్ కంపెనీల నుంచి నెలకు రూ. 5060 కోట్ల లంచాలు సేకరించడంలో కీలక పాత్ర పోంచారు. ఈ మొత్తాన్ని రాజశేఖర్ రెడ్డి నుంచి పొంది, విజయసాయ్ రెడ్డి (A5), బాలాజి (A33)తో కలిసి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి చేరవేసేవారని సిట్ చెబుతోంది. లిక్కర్ పాలసీ రూపకల్పనలో పాల్గొని, ఆటోమేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లై (వ్యవస్థను మాన్యువల్ మోడ్‌కు మార్చడంలో కీలక పాత్ర పోషించారు. ఇది దుర్వినియోగానికి మార్గం సుగమం చేసి, లంచాలు చెల్లించిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు ఇవ్వడానికి దారితీసిందని సిట్ తెలిపింది. సేకరించిన కమిషన్లను రియల్ ఎస్టేట్, సినిమాలు, ఇండస్ట్రీలు, విదేశాల్లో ప్రాపర్టీల కొనుగోళ్లకు ఇన్వెస్ట్ చేయడం. మొత్తం రూ. 250300 కోట్లు YSRCP ఎన్నికల ఖర్చులకు క్యాష్‌గా రూట్ చేశారని సిట్ తెలిపింది. లంచాలు చెల్లించకపోతే ఆర్డర్లు ఇవ్వకుండా చేయడం వంటివి చేశారని గుర్తించిటన్లుగా సిట్ తెలిపింది. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌లో నలుగురికి బెయిల్ వచ్చింది. కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, దిలీప్‌లకు బెయిల్ వచ్చింది. అయితే వారి బెయిల్స్ ను రద్దు చేయాలని సిట్ కోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో ఈ అంశంపై విచారణ జరుగుతోంది.

# 'బాకీ కార్డు'తో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

- కాంగ్రెస్ అభయహస్తం.. ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం.
- రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబీదే హవా
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ దే విజయం.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి




జయభేరి, హైదరాబాద్ :

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ ను భరతం పట్టే బ్రహ్మాస్త్రమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటి చెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.





## అసెంబ్లీలో చంద్రబాబు అబద్ధాలు

జయభేరి, విశాఖపట్నంఛ

కూటమి ప్రభుత్వ పాలనలో పారిశ్రా మిక ప్రగతి పరుగులు పెడుతోందని సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారని వైయస్ఆర్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖ వైయస్ఆర్సీపీ నగర కార్యాల యంలో మీడియాతో మాట్లాడు తూ... గత పదహారు నెలలుగా రాష్ట్రంలోని పారిశ్రామిక రంగం చీక టి రోజులను చూస్తోందని, కమీషన్లు, కాంట్రాక్ట పేరుతో నిత్యం కూటమి పార్టీల నేతల వేధింపులతో అతలాకుతలం అవుతోందని అన్నారు. రెడ్బుక్ రాజ్యాంగం పేరుతో జరుపుతున్న అరాచక పాలన చూసి ఏపీ వైపు ఒక్క పారిశ్రామిక వేత్త కూడా వచ్చేందుకు సిద్ధంగా లేని దారుణమైన పరిస్థితిని సృష్టిం చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైయస్ఆర్సీపీ పాలనలో అనేక మంది పారిశ్రామికవేత్తలతో సీఎం వైయస్ జగన్ చేసుకున్న ఒప్పం దాలను, తీసుకువచ్చిన పరిశ్రమ లను తమ ఘనతగా చంద్రబాబు చెప్పుకుంటున్నారని అన్నారు.

## ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గండ్ర

జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మీడియాకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాలల్లో నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటాపాటలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావారణాన్ని సంతరించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా విజయాలను అందించే విజయదశమిని స్వాగతిస్తూ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖశాంతులతో జీవించి, దినదినాభివృద్ధి పొందేలా దీవించాలని అమ్మవారిని ఎమ్మెల్యే ప్రార్థించారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

- రక్తం మార్కులు గల కర్రలు, దుస్తులు, 01 వివో ఫోన్ స్వాధీనం
- నిందితులు రిమాండ్ కు తరలింపు..
- డీఎస్పీ రఘు చందర్ వెల్లడి



జయభేరి, జగిత్యాల :

జిల్లాలోని సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో ఈ నెల 27న జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. సోమవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై గీత లతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీష్ (30) తన ఇంస్టాగ్రామ్ లో ఓ అమ్మాయితో ఉన్న ఫోటోను సోషల్ మీడియా లో షేర్ చేశాడని, సదరు అమ్మాయి తన ప్రియురాలు అని పెట్టారని, వేరే ఎవ్వరూ ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవద్దని అంటూ కామెంట్ వ్రాసి పోస్ట్ చేశాడని, ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు నాథిరి. వినంజీ(22), నాథిరి శాంత(50), నాథిరి. జల(30), ఆగ్రహానికి గురై ఈ నెల 27న ఎదురుగట్ల సతీష్ పై కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో ఎదురుగట్ల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, నిందితులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. మృతుని తండ్రి ఎదురుగట్ల రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సోమవారం లేచి పల్లి గ్రామ టిజంక్షన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో నిందితులను పట్టుకున్నామని డీఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రక్తం మార్కులు గల కర్రలు, దుస్తులు, 01 వివో ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును త్వరగా చేధించి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్సై గీత, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## అమాయక ప్రజల ప్రాణాలను హరించే రోడ్ షోలు నిలిపివేయాలి

- గ్రేటర్ కాంగ్రెస్ వరంగల్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్

జయభేరి, వరంగల్, సెప్టెంబర్ 29ఛ

ఆదివారం తమిళనాడు రాష్ట్రంలో కరూర్ రోడ్ షోలో తొక్కిసులాటలో అమాయక ప్రజలు చిన్న పిల్లలతో సహా 39 మంది మరణించడం పట్ల గ్రేటర్ కాంగ్రెస్ వరంగల్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు,. రాజకీయ పార్టీలకు బహిరంగ సభలు రోడ్డు షోలు, సినీ పరిశ్రమ బహిరంగ షోలు సభలు గానీ రోడ షోలు లు గాని పెట్టకుంట చూడాలని ఆయన కేంద్ర హోం శాఖకు, సుప్రీంకోర్టుకు విగ్నప్తి చేసారు. ఈ రోడ్ షోలు వల్ల ప్రజలకు వచ్చేది ఏమీ లేదు ఇబ్బందులు తప్ప దీనివల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి రాష్ట్ర పార్టీలకు మరియు సినీ పరిశ్రమలకు తక్షణమే రోడ్ షోలు నిలిపివేయాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేసారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం. హరిత



జయభేరి, రాజన్న సిరిసిల్ల:

జిల్లా కలెక్టర్ గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం. హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వకు గండి

నాగర్ కర్నూలు:

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం పోతేపల్లి సమీపంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని D82 కాల్వకు గండిపడ్డది.. దింతో వృధాగా సాగునీరు పంటపొలాలకి చేరుతుంది... అకాల వర్షానికి పోతేపల్లి సమీపంలో D82 కాల్వకు గండిపడి వృధాగా సాగునీరు పంట పొలాలకు చేరడంతో చేతికొచ్చిన పంట పొలాల్లో నీరు చేరడంతో రైతులు పంటలు దెబ్బతింటున్నాయి... . కల్వకుర్తి నియోజకవర్గం లో జంగారెడ్డిపల్లి నుంచి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం నాగిళ్ల వరకు D 82 కాలువ దాదాపు 65 కిలోమీటర్లు కాల్వ ఉంది. ఈ కాలువ ద్వారా వెల్దండ మండలంలో 29,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. మండలంలోని పలు గ్రామాలు తో పాటు గిరిజన తండాలు రైతులు పంటలు లోకి నీరు చేరడంతో తమ పంటలు దెబ్బతింటాయని రైతులు ఆవేదన చెందుతున్నారు...

## సినిమా స్టైల్ లో దారి దోపిడి

సంగారెడ్డి:

కొండాపూర్ (మం) మల్కాపూర్ చింతల్ వద్ద జాతీయ రహదరి 65 పై సినిమా స్టైల్లో జరిగిన దారి దోపిడీ జరిగింది. సిమెంట్ లోడుతో సదాశివపేట వైపు నుంచి వస్తున్న లారీని ఆపి డ్రైవర్ పై దాడి చేసారు. తల్వార్లతో డ్రైవర్ పై దాడి చేసి అతడి వద్ద ఉన్న డబ్బులు గుంజుకున్నారు. తీవ్ర గాయాలతో డ్రైవర్ తప్పించుకుని వస్తుండగా లానీ అదుపుతప్పి డివైడర్ ఎక్కింది. పోలీసులు డ్రైవర్ ని ఆస్పత్రికి తరలించారు. దారి దోపిడీకి పాల్పడ్డ దొంగలను హైదరాబాద్ కూకట్ పల్లిలో పట్టుకున్నట్టు సమాచారం

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవ్వరికి నష్టం రాదు

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 29:




42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు

**రూ. 5కే భోజనం**

గరిబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (SHG) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.



# బతుకమ్మ ఉయ్యాలో పోయిరా బతుకమ్మ ఉయ్యాలో













# భామల బ్యూటీ సీక్రెట్స్!

**రష్యా పడతులు.. అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తారు. లేత గులాబీ వర్ణంలో.. అందానికి సరికొత్త నిర్వచనంగా మెరిసిపోతుంటారు. తాజాగా, వీరి బ్యూటీ సీక్రెట్స్‌ను వెల్లడించారు బ్యుటీషియన్లు. రష్యా మహిళల మేనిఛాయ రహస్యాన్ని బయటపెట్టారు.**

చర్మాన్ని శుభ్రపరచడానికి రష్యా మహిళలు 'బన్యా స్టీమ్‌బాత్'ను ఎక్కువగా ఆశ్రయిస్తారు. ఈ స్టీమ్‌బాత్ వల్ల చర్మ రంధ్రాలు లోతుగా శుభ్రమవుతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఈ పురాతన చర్మ సంరక్షణ పద్ధతితో.. మానసికశారీరక విశ్రాంతితోపాటు చర్మానికి మెరుపు, ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. ప్లాస్టిక్, రసాయన ఉత్పత్తులకు పూర్తిదూరంగా ఉంటారు.

చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసేందుకు బిర్చ్/ఓక్ కొమ్మలతో తయారైన స్క్రబ్‌లను ఉపయోగిస్తారు. వీటితో చర్మాన్ని సున్నితంగా మసాజ్ చేయడం వల్ల.. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

ఎప్పుడూ చల్లగా, పొడిగా ఉండే రష్యాలో.. చర్మం పొడిబారుతూ ఉంటుంది. అందుకే, చర్మాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి కొన్నిరకాల సముద్రపు ఉత్పత్తులు, పొద్దు తిరుగుడు, ఆముదం నూనెను వాడుతారు.

వీటిలో చర్మ ఆరోగ్యాన్ని రక్షించే పోషకాలు, వృద్ధాప్య నిరోధక లక్షణాలు ఎక్కువ. అవి చర్మం, జుట్టుకు మంచి హైడ్రేషన్ అందిస్తాయి.

కోల్డ్ వాటర్ థెరపీ, ఐస్ ఫేషియల్స్‌తో చర్మాన్ని ఎప్పటికప్పుడు రిఫ్రెష్‌గా ఉంచుకుంటారు. ఈ థెరపీలతో ముఖచర్మం బిగుతుగా మారుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటంతోపాటు ముడతలూ తగ్గుముఖం పడుతాయి. ఇక కళ్ల కింద వాపును నివారించడంలో కోల్డ్ వాటర్ థెరపీ అద్భుతంగా పనిచేస్తుంది.

రష్యన్ల సాంప్రదాయ మాస్క్‌లలో ఎక్కువగా ఉపయోగించే పదార్థాలు.. సోర్ క్రీం, తేనె. వంటింట్లో నిత్యం అందుబాటులో ఉండే ఈ పదార్థాలు.. చర్మాన్ని తేమగా, కాంతివంతంగా ఉంచుతాయి.

ఇక క్లెన్సర్లుగా పాల ఉత్పత్తులకు ఓటేస్తారు రష్యన్ అమ్మాయిలు. ఇందులో ఉండే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సాయపడుతుంది. చర్మం పీహెచ్ సమతుల్యతను కాపాడటంతోపాటు చర్మ సహజవర్ణాన్ని మెరుగుపరచడంలోనూ ముందుంటుంది.

..ఇలా రసాయన ఉత్పత్తులపై ఎక్కువగా ఆధారపడకుండానే రష్యన్ అమ్మాయిలు అందాన్ని కాపాడుకుంటున్నారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ.. 'బ్యూటీ'కి కేరాఫ్‌గా నిలుస్తున్నారు.



# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు.. మంచిగా పడుకోవాలంటే...

**ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది.**

కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు.

కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి.

ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు. ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

**ఎవరెవరికి ఎంతెంత?**

ఏడాదిలోపు పసిపిల్లలకు.. రోజుకు 12 నుంచి 16 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

ఏడాది నుంచి రెండేళ్ల చిన్నారులు 11 నుంచి 14 గంటలు నిద్రపోవాలి.

మూడు నుంచి ఐదేళ్లలోపు వారికి .. రోజుకు 10 నుంచి 13 గంటలు నిద్రపోతే ఆరోగ్యం.

పాఠశాలకు వెళ్లే ఆరు నుంచి పన్నెండేళ్ల పిల్లలు రోజుకు 9 నుంచి 12 గంటలు నిద్రపోవాలి.

యుక్త వయసులోకి వచ్చిన వారు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల వరకు నిద్రించాలి.

**మంచి నిద్ర రావాలంటే..**


పిల్లలు మంచి నిద్రపోయేలా వారి వయసుకు తగ్గట్లుగా కొన్ని అలవాట్లు చేయాలి. పడుకునే ముందు పిల్లలు రిలాక్స్ కావాలి. 'బెడ్ రొటీన్స్'ను అలవాటు చేయాలి. చిన్నారుల రాత్రి భోజనాన్ని త్వరగా ముగించాలి. అలాగే, రాత్రిపూట డిన్నర్ లైట్‌గా ఉండేలా చూసుకోవాలి.

రాత్రిపూట నిద్రపోవడానికి మారాం చేసే పిల్లలకు పెరుగన్నం, అరటిపండును తినిపిస్తే.. త్వరగా పడుకునే అవకాశం ఉంటుంది.

పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే.. త్వరగా నిద్రపోతారు.

ఇంట్లో అందరూ ఒకే సమయానికి నిద్రపోతే.. వారితోపాటు పిల్లలూ నిద్రలోకి జారుకుంటారు.

సాయంత్రంపూట పిల్లలు ఔట్‌డోర్స్ గేమ్స్‌లో పాల్గొనేలా చూడాలి. దీనివల్ల వారి శరీరం అలిసిపోయి.. త్వరగా నిద్రపోవడానికి ఆస్కారం ఉంటుంది.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్డు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా 3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

(*NOTE*: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)





# ‘కాంతార : చాప్టర్ 1’

## తెలుగు ప్రీరిలీజ్ ఈవెంట్ వివాదం..

కన్నడ స్టార్ రిషబ్ శెట్టి హీరోగా వచ్చిన ‘కాంతార: చాప్టర్ 1’ సినిమా రిలీజ్ కు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో, ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. అయితే, ఈ కార్యక్రమంలో రిషబ్ శెట్టి తన స్పీచ్ మొత్తాన్ని కన్నడలోనే ఇచ్చారు. ఈ సందర్భంలో తెలుగు ఆడియన్స్‌కు ఆయన మాటలు అర్థం కాలేదు. కొందరు తెలుగు అభిమానులు ఈ విషయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “స్పీచ్ మొదట తెలుగులో ప్రారంభించి, తరువాత కన్నడ, ఇంగ్లీష్ మిక్స్ చేసి ఉంటే బాగుండేది” అని కొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తం స్పీచ్ కన్నడలోనే ఉండడం వల్ల తెలుగు ఆడియన్స్ హర్ట్ అయ్యారని సామాజిక మాధ్యమాల్లో జోరుగా చర్చ నడిచింది.

# పవన్ కళ్యాణ్ ఓజీకి ఎదురు దెబ్బ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘ఓజీ’ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే రూ.250 కోట్లకు పైగా వసూళ్లు సాధించిందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫ్యాన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక షోలు, టికెట్ ధరల పెంపు కూడా కలెక్షన్స్ పెరగడానికి తోడ్పడింది. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఈ సినిమాకి గట్టి షాక్ ఇచ్చింది. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 4 వరకు ‘ఓజీ’ కి టికెట్ రేట్లు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది.



# ఎంత ముద్దుగుందో కదా..


అందాల చిన్నది, బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ అమ్మడు చాలా సింపుల్ లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బుల్లితెర బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ తన యాంకరింగ్‌తో ఎంతో మంది మదిని దోచుకొని మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా షోల్లో యాంకరింగ్ చేసి ఈ ముద్దుగుమ్మ తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతే కాకుండా ఒక్కో షోకు ఒక్కో విధంగా రెడీ అయి తన అందంతో కుర్రకారు మనసు దోచుకుంది ఈ చిన్నది. తన అందచందాలతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. కొన్ని రోజుల జబర్దస్త్ వేదికపై సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య ఎక్కువగా సినిమా ఈవెంట్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఏ సినిమా ఈ వెంట్ చేస్తే ఆ సినిమా గెటప్‌లో కనిపిస్తూ అందరినీ తన వైపుకు ఆకర్షించుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో కనిపించి తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# బాలీవుడ్ చెక్కేసిన అమ్మడు..

ఒకప్పుడు దక్షిణాదిలో తోపు హీరోయిన్. తెలుగుతోపాటు తమిళం, కన్నడ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత వరుసగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోల సరసన ఛాన్స్ కొట్టేసింది. రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తెలుగు సినిమాలు వదిలేసి బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాత్రం మంచి ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. హిందీలో ఆమె నటించిన చిత్రాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. కానీ ఆమె క్రేజ్ మాత్రం వేరేలెవల్.. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా..? పైన ఫోటోలో కనిపిస్తున్న ఆ చిన్నారి ఇప్పుడు పాన్ ఇండియా క్రేజీ బ్యూటీ. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ తాప్సీ పన్నూ. 2010లో ఝుమ్మంది నాథం సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు.. ఆతర్వాత ధనుష్ సరసన ఆడుకలం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తెలుగులో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ తమిళంలో మాత్రం అంతగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. తెలుగులో స్టార్ హీరోలతో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రభాస్ జోడిగా మిస్టర్ పర్ఫెక్ట్ మూవీలో మెరిసింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు.. అక్కడ సైతం హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. చివరగా షారుఖ్ సరసన డుంకీ చిత్రంతో హిట్టుకొట్టిన ఈ బ్యూటీ.. ఇప్పటికీ మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఇదిలా ఉంటే.. 11 సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత తాప్సీ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోయిస్‌ను కుటుంబ సభ్యుల మధ్య వివాహం చేసుకుంది. వీరిద్దరి పెళ్లి వేడుక ఉదయపూర్ లో జరిగింది. ప్రస్తుతం తాప్సీ ములాక్ 2, గాంధారి చిత్రాల్లో నటిస్తుంది.

# ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్.. ఇకపై సినిమాలపై 100శాతం సుంకాలు..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాల పై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్లు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. ‘మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఇతర దేశాలను ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్లుగా దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బ తింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్లు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు ‘జాతీయ ముప్పు’గా ట్రంప్ భావిస్తూ ట్రంప్ మే ఇలాంటి ప్రకటన చేశారు. ఇదిలా ఉండగా.. గతంలో ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరుపుకోని సినిమాలపై ఏకంగా వందశాతం సుంకాలు విధించనున్నట్లు గతంలో ప్రకటించారు. పలువురు నిర్మాతలతో హాలీవుడ్ నష్టపోతుందన్న ట్రంప్ విదేశాల్లో చిత్రీకరణ జరిపి.. అమెరికాలో రిలీజ్ అయ్యే చిత్రాలపై వెంటనే 100 శాతం సుంకాలను విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్(USTR)కు ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చలన చిత్ర పరిశ్రమను పునరుద్ధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సమయంలో ట్రంప్ ప్రకటించారు. అయితే, చాలా దేశాలు అమెరికన్ స్టూడియోలు, చిత్రనిర్మాతలను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. ఇది అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు ముప్పు కలిగించడమేనని ట్రంప్ అన్నారు.

అమెరికన్ సినిమా ఇండస్ట్రీ చాలా వేగంగా తగ్గుతోందని.. మళ్లీ అమెరికా గడ్డపై సినిమాల షూటింగ్ జరగాల్సిన రోజులు రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల కాలంలో సినిమా, టెలివిజన్ నిర్మాణం హాలీవుడ్ నుంచి యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. ఆయా దేశాలు పన్ను ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. దాంతో ఆయా దేశాలకు సినిమా రంగం తరలిపోతున్నది. దాంతో షూటింగ్ ఖర్చు తగ్గుతుంది. కొన్ని సినిమాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతుంటాయి. ఈ క్రమంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద చిత్ర మార్కెట్ చైనాకు ఉంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో భారతీయ సినిమాలు పెద్ద సంఖ్యలో విడుదలవుతుంటాయి. తెలుగు సినిమాలు సైతం విడుదలయ్యే విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీపై సైతం ప్రభావం పడే అవకాశం ఉంది. అక్కడ సినిమా విడుదల చేయాలంటే ఇకపై వందశాతం పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్ భారత ఫార్మా ఉత్పత్తులపై అక్టోబర్ ఒకటి నుంచి వందశాతం శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో తయారయ్యే ఫార్మా ఉత్పత్తులకు మాత్రం సుంకాలు ఉండబోవని స్పష్టం చేశారు. అయితే, ప్రతి సంవత్సరం భారత్ నుంచి అమెరికాకు 10 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి జరుగుతాయి. ఫార్మాతో భారీ ట్రక్కులు, కిచెన్ క్యాబినెట్, బాత్రూమ్ వానిటీలతో పాటు పలు వస్తువులపై 50శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**